News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :205 | ఖమ్మం | శుక్రవారం సెప్టెంబర్ 5, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# అండగా ఉంటాం.. ఆదుకుంటాం

## వందేండ్లలో ఎప్పుడూ రానంత వరద
## కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వాడే నాయకుడు
## మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి

- మృతుల కుటుంబాలకు రూ. 5లక్షల చొప్పున సాయం
- పశుసంపద కోల్పోయిన వారినీ ఆదుకుంటాం
- శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు చేయండి
- పొలాల్లో ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు
- అధికారులు వరద నష్టంఅంచనా వేయాలి
- కామారెడ్డి జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

వందేళ్లలో ఇంత వర్షం ఎప్పుడూ పడలేదు. వరదల విషయం తెలియగానే మంత్రులతో చర్చించి కామారెడ్డికి రావాలని ప్రయత్నించాను. వాతావరణ పరిస్థితులు అనుకూలించలేదు. మెదక్ వెళ్లి... అక్కడి నుంచే కామారెడ్డి కలెక్టర్‌తో మాట్లాడాను. వర్షాలు, వరదలతో సంభవించిన నష్టానికి తాత్కాలిక మరమ్మతులు సరిపోవు. అందుకే ప్రత్యక్షంగా చూడటానికి వచ్చాను. పొలాల్లోని ఇసుక మేటలను తొలగించేందుకు కూడా ప్రత్యేకంగా నిధులిచ్చి వ్యవసాయ యోగ్యంగా చేసుకునేలా సహకరిస్తాం. -సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

# జాతీయ విపత్తుగా ప్రకటించండి

- వరదలతో రాష్ట్రంలో రూ.5 వేల కోట్ల నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా
- గతేడాది రూ.11 వేల కోట్లూ ఇవ్వలేదు
- మొత్తం రూ.16 వేల కోట్లు ఇచ్చి ఆదుకోండి
- హోంమంత్రి అమిత్‌షాకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల వినతి



తెలంగాణలో ఆగస్టు 25 నుంచి 28 వరకు కురిసిన భారీవర్షాల కారణంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 10 జిల్లాల్లో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కోరారు. రూ.5 వేల కోట్ల మేర ఆస్తినష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. గత ఏడాది సెప్టెంబరులో సంభవించిన వరదలకు రూ.11 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు మెమోరాండం సమర్పించినా పైసా ఇవ్వలేదని గుర్తుచేశారు. దెబ్బతిన్న మౌలిక సౌకర్యాల తక్షణ పునరుద్ధరణ కోసం కేంద్రం నుంచి మొత్తం రూ.16 వేల కోట్లు అందించి

వివరాలు 2లో..

# జీఎస్టీ సవరణలతో నిజమైన పండగ తెచ్చిన ప్రధాని మోదీ..

## చరిత్రలోనే ఇదొక గొప్ప మైలురాయి: జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ రియాక్షన్



మంగళగిరి, సెప్టెంబర్ 04: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ లో భారీ సంస్కరణలను చేపట్టింది. ఫలితంగా జీఎస్టీ స్లాబులు భారీగా తగ్గాయి. ప్రస్తుత విధానంలో గతంలో ఉన్న స్లాబ్ ల వ్యవస్థ తొలగిపోయి 5%, 18% స్లాబులు మాత్రమే అందుబాటులో ఉంటాయి. కేంద్రం తీసుకున్న

వివరాలు 2లో..

# సుగాలి ప్రీతి కేసు సీబీఐ కి సీఎం చంద్రబాబు నిర్ణయం




అమరావతి, సెప్టెంబర్ 04: సుగాలి ప్రీతి అంశంలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. సుగాలి ప్రీతి కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో విచారణ జరపాలని ఆ సంస్థ డైరెక్టర్‌కు లేఖ రాయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రోజే సీబీఐ కి ఆ లేఖ రాయాలని పోలీస్ ఉన్నతాధికారులకు

వివరాలు 2లో..

# గణేశ్ మహా నిమజ్జనం

## హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు



- సెప్టెంబరు 6,7 తేదీల్లో నిమజ్జనాలు
- ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ వైపు వెళ్లే ప్రధాన మార్గాలు మూసివేత
- ప్రత్యామ్నాయ మార్గాల్లో వాహనాల రాకపోకలకు పోలీసుల ఏర్పాట్లు
- నగరంలోకి లారీల ప్రవేశంపై దాదాపు రెండు రోజుల పాటు నిషేధం
- ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, హెల్ప్‌లైన్ నంబర్ల ఏర్పాటు

వివరాలు 2లో..

# రెండు ఓటరు కార్డులు కలిగి ఉండడం నేరం!



- ఒక వ్యక్తికి ఒకే ఓటర్ ఐడీ ఉండాలన్న నిబంధన
- ఒకటికి మించి కార్డులు కలిగి ఉండటం చట్టవిరుద్ధం
- ఓటర్లకు ఎన్నికల సంఘం తీవ్ర హెచ్చరిక
- అదనపు ఓటర్ కార్డులను వెంటనే సరెండర్ చేయాలని ఆదేశం
- నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టీకరణ


వివరాలు 2లో..

# త్వరలోనే ఏపీకి మరో వందే భారత్ రైలు

## కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ

- నరసాపురం నుంచి చెన్నైకి వందే భారత్ రైలు
- శుభవార్త చెప్పిన కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ
- నరసాపురం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడి

వివరాలు 2లో..





# సింగరేణికి నాలుగు ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

## సీఎండీ బలరాంకు ప్రదానం చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



గత ఆర్థిక సంవత్సరానికి సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయ స్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు లభించాయి. ముంబయిలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల

వివరాలు 2లో..

# కొత్త జీఎస్టీ... చారిత్రక నిర్ణయం

న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను (జీఎస్టీ) మండలి సమావేశంలో, సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జీఎస్టీ శ్లాబ్‌లను

వివరాలు 2లో..





# రాయదుర్గంలో రూ. 51 లక్షలు పలికిన గణేశుడి లడ్డూ

- మైహోమ్ భుజాలో వేలంలో రికార్డు ధర పలికిన లడ్డూ ప్రసాదం
- రూ. 51,77,777కు దక్కించుకున్న ఇల్లందుకు చెందిన గణేశ్
- గత ఏడాది రూ. 29 లక్షలకు లడ్డూను దక్కించుకున్న గణేశ్

:ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గణేశుడు అంటే ఖైరతాబాద్, గణేశుడి లడ్డూ అంటే బాలాపూర్ గణేశ్ లడ్డూ గుర్తుకు వస్తుంది. లడ్డూకు అత్యధిక ధర పలకడంలో కొన్నేళ్ల క్రితం వరకు బాలాపూర్ గణేశుడి పేరు మారుమోగింది. గత కొన్నేళ్లుగా ఇతర ప్రాంతాల్లోనూ లడ్డూ ప్రసాదం రికార్డు స్థాయిలో ధర

వివరాలు 2లో..

# ఒక్క రోజు ఆలస్యమైనా ఊరుకునేది లేదు

## ఎస్ఎల్‌బీసీ పూర్తికి తెలంగాణ సర్కార్ డెడ్‌లైన్




హైదరాబాద్: ఉమ్మడి నల్లగొండ జిల్లా వరప్రదాయిని ఎస్ఎల్?బీసీ ప్రాజెక్ట్ పూర్తికి తెలంగాణ ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. 2027 డిసెంబర్ 9లోగా ఎస్ఎల్‌బీసీ

వివరాలు 2లో..

# రాయదుర్గంలో రూ. 51 లక్షలు పలికిన గణేశుడి లడ్డూ

- మొదటి పేజి తరువాయి

పలుకుతోంది. తాజాగా, రాయదుర్గంలో గణేశుడి లడ్డూ ఏకంగా రూ. 51 లక్షలు పలికింది.రాయదుర్గంలోని మైహోమ్ భుజాలో గణేశు లడ్డూను ఇల్లందుకు చెందిన గణేశ్ అనే వ్యక్తి రూ. 51,77,777కు దక్కించుకున్నారు. గత ఏడాది ఇక్కడ లడ్డూ ధర రూ. 29 లక్షలు పలికింది. అప్పుడు కూడా ఈ లడ్డూను వేలంలో ఆయనే సొంతం చేసుకున్నారు.

# గణేశ్ మహా నిమజ్జనం: హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ ఆంక్షలు

నవరాత్రుల పాటు అంగరంగ వైభవంగా పూజలందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరే సమయం ఆసన్నమైంది. వినాయక చవితి ఉత్సవాల ముగింపు ఘట్టమైన గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్ మహానగరంలో పోలీసులు సెప్టెంబరు 6, 7 తేదీల్లో భారీ ట్రాఫిక్ ఆంక్షలను ప్రకటించారు. దాదాపు 28 గంటల పాటు నగరంలోని కీలక మార్గాలలో వాహనాల రాకపోకలను నియంత్రించనున్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా, సాఫీగా సాగేందుకు, అదే సమయంలో సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీస్ యంత్రాంగం వెల్లడించింది. ఈ సమయంలో నగరవాసులు పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రధాన శోభాయాత్ర మార్గాలు ఇవే**

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా నగరం నలుమూలల నుంచి విగ్రహాలు హుస్సేన్ సాగర్, ఎన్టీఆర్ మార్గ్ వైపు తరలిరానున్నాయి. ఇందులో అత్యంత ప్రధానమైన బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర బాలాపూర్ నుంచి ప్రారంభమై చాంద్రాయణగుట్ట, చార్మినార్, అబిడ్స్, లిబర్టీ మీదుగా ట్యాంక్‌బండ్ వైపు సాగుతుంది. అదేవిధంగా, సికింద్రాబాద్ ప్రాంతం నుంచి వచ్చే విగ్రహాలు ప్యాట్నీ, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయి. టోలిచౌకీ, మెహిదీపట్నం, లక్డీకాపూల్ ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాలు ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తాయి. టప్పాచబుత్ర, ఆసిఫ్‌నగర్ నుంచి వచ్చే విగ్రహాలను ఎంజే మార్కెట్ వరకు మాత్రమే అనుమతిస్తారు. ఈ ప్రధాన మార్గాలన్నింటిలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నారు.

**ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యామ్నాయాలు**

నగరంలోని వివిధ జోన్లలో ట్రాఫిక్‌ను భారీగా మళ్లించనున్నారు. ముఖ్యంగా సౌత్ ఈస్ట్ జోన్‌లో కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్‌గూడ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్‌ను ఇతర మార్గాల వైపు పంపిస్తారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, శివాజీ బ్రిడ్జ్, పుత్లిబౌలి, హిమాయత్‌నగర్, వైఎంసిఏ వంటి రద్దీ ప్రాంతాలలో కఠినమైన ఆంక్షలు ఉంటాయి. అదేవిధంగా, లిబర్టీ, అబిడ్స్, ఖైరతాబాద్, ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ జంక్షన్లను పూర్తిగా మూసివేస్తారు. నార్త్ జోన్‌లో పాట్నీ, పారడైజ్, రాణిగంజ్ చౌరస్తాలలో ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తారు.విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే లేదా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మార్గాన్ని మాత్రమే ఉపయోగించాలని పోలీసులు సూచించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లాలనుకునే వారు బేగంపేట, పారడైజ్ మార్గాన్ని ఎంచుకోవడం సురక్షితం. అంతర్ రాష్ట్ర, జిల్లా బస్సులను చాదర్‌ఘాట్ వైపు మళ్లిస్తారు. ఆర్టీసీ బస్సులు సైతం రద్దీ సమయాల్లో మెహిదీపట్నం, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, నారాయణగూడ వరకు మాత్రమే వచ్చి వెళ్లనున్నాయి.

**భారీ వాహనాలపై నిషేధం, పార్కింగ్ సౌకర్యాలు**

నిమజ్జనం సందర్భంగా నగరాన్ని ట్రాఫిక్ రద్దీ నుంచి కాపాడేందుకు భారీ వాహనాలపై నిషేధం విధించారు. సెప్టెంబర్ 6వ తేదీ ఉదయం 8 గంటల నుంచి సెప్టెంబర్ 7వ తేదీ రాత్రి 11 గంటల వరకు నగరంలోకి లారీల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ వాహనాలు కేవలం ఔటర్ రింగ్ రోడ్ మీదుగా మాత్రమే ప్రయాణించాల్సి ఉంటుంది. మరోవైపు, నిమజ్జనాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులు, ప్రజల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్‌కే భవన్, ఖైరతాబాద్ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద పార్కింగ్ చేసుకోవచ్చు.ప్రభుత్వం తరఫున కూడా పర్యావరణ హిత నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంకులు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను సిద్ధం చేశారు. ఏదైనా సహాయం లేదా సమాచారం కోసం ప్రజలు 040-27852482, 8712660600, 9010203626 నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# రెండు ఓటరు కార్డులు కలిగి ఉండడం నేరం!

దేశవ్యాప్తంగా ఓటర్లకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఒక కీలకమైన హెచ్చరిక జారీ చేసింది. ఒక వ్యక్తి పేరు మీద ఒకటి కంటే ఎక్కువ ఓటర్ గుర్తింపు కార్డులు ఉండటం తీవ్రమైన నేరమని, అలాంటి వాటిని వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని స్పష్టం చేసింది. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పింది.

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటంలో భాగంగా ఈసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఒకే వ్యక్తి బహుళ ఓటు హక్కును వినియోగించుకోవడాన్ని నివారించేందుకే ఈ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నట్లు పేర్కొంది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఇది శిక్షార్హమైన నేరమని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించడమే తమ లక్ష్యమని ఈసీఐ తెలిపింది.

ఈ నేపథ్యంలో, ఓటర్లు తమ పేరు మీద ఎన్ని కార్డులు ఉన్నాయో సరిచూసుకోవాలని ఎన్నికల సంఘం సూచించింది. ఈసీఐ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించడం ద్వారా గానీ, సమీపంలోని ఎన్నికల కార్యాలయానికి వెళ్లి గానీ తమ వివరాలను తనిఖీ చేసుకోవచ్చు. ఒకవేళ అదనపు కార్డులు ఉన్నట్లు గుర్తిస్తే, నిర్దేశిత పద్ధతిలో వాటిని వెంటనే సరెండర్ చేయాల్సి ఉంటుంది. ఫారం-7ని సమర్పించడం ద్వారా ఒక ఓటరు కార్డు రద్దు చేసుకోవాలని ఈసీ సూచించింది.

ఆదేశాలను బేఖాతరు చేసి, అదనపు ఓటర్ కార్డులను కలిగి ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం గట్టిగా హెచ్చరించింది. కాబట్టి, ఓటర్లందరూ బాధ్యతగా వ్యవహరించి, తమ వద్ద ఉన్న అదనపు కార్డులను స్వచ్ఛందంగా అప్పగించి, ఎన్నికల వ్యవస్థ పవిత్రతను కాపాడటంలో సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

# త్వరలోనే ఏపీకి మరో వందే భారత్ రైలు

:ఏపీకి మరో వందే భారత్ రైలు వస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. త్వరలోనే నరసాపురం నుంచి చెన్నైకి వందే భారత్ రైలును ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతోపాటు నరసాపురం-అరుణాచలం ఎక్స్‌ప్రెస్
సేవలను కూడా క్రమబద్ధీకరించనున్నట్లు హామీ ఇచ్చారు.

తన పార్లమెంట్ నియోజకవర్గమైన నరసాపురం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శ్రీనివాసవర్మ తెలిపారు. నియోజకవర్గంలో రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. రూ.3,200 కోట్ల అంచనా వ్యయంతో 165వ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైందని వెల్లడించారు. పరిపాలన సౌలభ్యం కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా కొత్త కలెక్టరేట్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని శ్రీనివాసవర్మ తెలియజేశారు.ఇక విశాఖ ఉక్కు కర్మాగారం భవిష్యత్తుపైనా ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందంటూ వస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఈ ఆరోపణలను ఆయన బాధ్యతారహితమైనవిగా అభివర్ణించారు.ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కించి, తిరిగి లాభాల బాట పట్టించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులందరి సహకారంతో కర్మాగారాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. జీఎస్టీ తగ్గింపు వంటి సాహసోపేత చర్యల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని వివరించారు.

# అండగా ఉంటాం.. ఆదుకుంటాం

- మొదటి పేజి తరువాయి

మృతుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థికసాయం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.
చిత్రంలో సురేశ్ షెట్కార్, లక్ష్మీకాంతరావు, షబ్బీర్ అలీ, సీతక్క, మదన్‌మోహన్‌రావు తదితరులు

ఈనాడు డిజిటల్, కామారెడ్డి- ఈనాడు, నిజామాబాద్: “కొడంగల్ నియోజకవర్గానికి ఏ సాయం చేస్తానో... కామారెడ్డికీ అదే చేస్తానని గతంలోనే చెప్పా. కామారెడ్డికి సాయం అందించడానికి ఎప్పుడూ ముందుంటాను. మీ కష్టాల్లో అండగా నిలబడతాను. అందుకే మిమ్మల్ని నేరుగా కలవడానికి వచ్చా. ఆడబిడ్డల సమస్యలు తెలుసుకున్నా. వాటన్నింటినీ పరిష్కరించి... ప్రభుత్వం అండగా ఉంటుంది. ధైర్యంగా ఉండండి” అని వరద బాధితులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇటీవలి భారీ వర్షాలతో అతలాకుతలమైన కామారెడ్డి జిల్లాలో సీఎం గురువారం పర్యటించారు.

**దెబ్బతిన్న వంతెన పరిశీలన... రైతులకు పరామర్శ**

సీఎం రేవంత్‌రెడ్డి తొలుత కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను హెలికాప్టర్‌లో పరిశీలించారు. అనంతరం తాడ్వాయి మండలం ఎర్రపహాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి కాన్వాయ్‌లో లింగంపేట మండలం లింగంపల్లి కుర్దుకు వెళ్లి... వరదలకు దెబ్బతిన్న ఆర్ అండ్ బీ వంతెనను పరిశీలించారు. అక్కడ వరద నష్టాలపై ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను చూశారు. అదే మండలం బురిగిద్ద గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అక్కడ పొలాల్లో ఇసుక మేటలు వేసిన రైతులతో మాట్లాడారు. నష్టం వివరాలు కనుక్కున్నారు. ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. అక్కడి నుంచి కామారెడ్డికి చేరుకుని... జీఆర్ కాలనీలో పర్యటించారు. ఇళ్లు నీటమునిగిన బాధితులతో మాట్లాడారు. వరదల ధాటికి పూరి గుడిసెలనూ కోల్పోయిన బాధితులకు గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు ఇప్పిద్దామని, ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షలు ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో పునరావృతం కాకుండా వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. అనంతరం కామారెడ్డి కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా సందర్భాల్లో సీఎం మాట్లాడారు.

**శాశ్వత పరిష్కారం అవసరం**

భారీ వర్షాలతో పేదలు, రైతులు, విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. తాత్కాలికంగా మీ సమస్యల పరిష్కారానికి కలెక్టర్లకు ఆదేశాలిచ్చా. ప్రజాప్రతినిధులే కాకుండా.. అధికారులు కూడా పరస్పరం సహకరించుకోవడంతో చాలా ప్రాణనష్టం తగ్గింది. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సహకారంతో చాలామంది ప్రాణాలను కాపాడగలిగాం. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేశ్‌చంద్రతో పాటు అధికారులంతా సహకరించారు. అందుకే ప్రాణ, ఆస్తి, పశుసంపద నష్టం చాలా తక్కువగా జరిగింది. ఆ సమయంలో 24 గంటలూ పనిచేసిన అధికారులందరినీ అభినందిస్తున్నా. వరదలు ఉద్ధృతం కావడంతో మంత్రి సీతక్క, ఎంపీ సురేశ్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ఫోన్ చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించా.

# జాతీయ విపత్తుగా ప్రకటించండి

- మొదటి పేజి తరువాయి

ఆదుకోవాలని కోరారు. వారిద్దరూ గురువారం సాయంత్రం ఇక్కడ అమిత్‌షాను కలిసి ఈమేరకు వినతిపత్రం సమర్పించారు.

**22 మంది చనిపోయారు**

“కామారెడ్డి జిల్లాలో గతంలో ఎన్నడూలేనివిధంగా రెండురోజుల్లోనే 50 సెం.మీ.లకు మించి వర్షం కురిసింది. చుట్టుపక్కల జిల్లాల్లో 25-40 సెం.మీ. వర్షపాతం నమోదైంది. 2025 వర్షాకాల సీజన్‌లో రాష్ట్రం మొత్తం నష్టం సంభవించింది. ఇప్పటివరకు 22 మంది చనిపోయారు. పాడిపశువులు, పంటపొలాలు, ఇళ్లకు జరిగిన నష్టంపై అంచనాలు తయారుచేస్తున్నాం. గత ఏడాది ఖమ్మం, దాని చుట్టుపక్కల జిల్లాల్లోనూ వరదలు సంభవించాయి. అప్పట్లో రూ.5,438 కోట్లు విడుదల చేయాలని 2024 సెప్టెంబరు 2న సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖరాశారు. తర్వాత మొత్తం పరిస్థితులను అధ్యయనంచేసి రాష్ట్రానికి రూ.11,713 కోట్ల నష్టం వాటిల్లినట్లు సెప్టెంబరు 30న కేంద్ర హోంశాఖకు ఒక మెమోరాండం సమర్పించారు. అయితే కేంద్రం పైసా సాయం చేయలేదు. ఎస్‌డీఆర్ఎఫ్ 1, 2 వార్షిక వాయిదాల కింద అక్టోబరు 1న కేంద్రం రూ.416.80 కోట్లు విడుదల చేసింది. ఆ తర్వాత 2025లో ఎస్‌డీఆర్ఎఫ్ తొలి వాయిదా కింద రూ.283.2 కోట్లు ఇచ్చారు. రూ.11,713 కోట్ల నష్టం భర్తీకి ఏమీ ఇవ్వలేదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అడిగిన రూ.5,018 కోట్లతో పాటు, పెండింగ్‌లో
ఉన్న రూ.11,713 కోట్లు కలిపి మొత్తం రూ.16,732 కోట్లను ప్రత్యేక వరద సాయం కింద అందించాలి” అని వారు అమిత్‌షాకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. మంత్రుల వెంట రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి ఉన్నారు. మంత్రుల విజ్ఞప్తికి అమిత్ షా సానుకూలంగా స్పందించారని.. త్వరలో కేంద్ర బృందాన్ని పంపి నష్టాలను అంచనా వేయిస్తామని హామీ ఇచ్చారని మంత్రులు తెలిపారు.

# కొత్త జీఎస్టీ...చారిత్రక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

సులభతరం చేసి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎన్ రాంచందర్ రావు అన్నారు. ఈ మేరకు గురువారం బీజేపీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు.

‘దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగేలా జీఎస్టీ ట్యాక్స్ తగ్గిస్తూ, జీఎస్టీ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. 12%, 28% పన్నుశ్లాబ్ లను పూర్తిగా రద్దు చేసింది. 12% శ్లాబ్ రద్దు చేయడంతో, ఆ పరిధిలో ఉన్న అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5% శ్లాబ్ లలోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులపై జీఎస్టీ శాతం జీరోకు తగ్గించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో, జీఎస్టీ రేట్ల తగ్గింపు ద్వారా సామాన్యులు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కల్పిస్తోంది. ఇది చారిత్రాత్మక నిర్ణయం’ అన్నారు.

మోడీ ప్రభుత్వం వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల వేళ బహుమతిగా.. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై ట్యాక్స్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.‘మోడీ ప్రభుత్వం వన్ నేషన్-వన్ టాక్స్, వన్ నేషన్-వన్ లా వంటి సంస్కరణలు తీసుకువచ్చింది.ఇప్పటివరకు అమలులో వున్న బ్రిటీష్ చట్టాల స్థానంలో కేంద్రం కొత్త చట్టాలను తీసుకొచ్చింది.

బ్రిటీషర్ల కాలంలో భారతదేశంలో రకరకాల టాక్సలు విధించి పేదప్రజలపై భారం మోపారు. జీఎస్టీ ద్వారా వ్యాట్, ఎక్సైజ్ వంటి వాటిని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలిపెట్టి, దేశవ్యాప్తంగా సులభమైన టాక్స్ వ్యవస్థ అమలు చేసింది. భారతదేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, దేశ అభివృద్ధి కార్యక్రమాలకు వనరులు లభిస్తున్నాయి. ప్రపంచంలోనే భారత్ త్వరలో 5 ట్రిలియన్ ఎకానమీని చేరే దిశలో ఉంది. కేంద్రం 56వ జీఎస్టీ మండలి సమావేశంలో జీఎస్టీ సులభతరం, రేట్ల తగ్గింపు వంటి నిర్ణయాలు తీసుకుంది. దసరా, దీపావళికి ముందే పండుగ సరుకులు ప్రజలకు అగ్గువకే లభించనున్నాయి. పాలు, పనీర్, హేర్ ఆయిల్, పాల ఉత్పత్తులు, టూత్ బ్రష్‌లు, సబ్బులు, షాంపూలపై జీఎస్టీ తగ్గింపు జరిగింది. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై 18% నుండి 5%, కొన్నింటిపై 12% నుండి 5%, మరికొన్ని జీరో శాతానికి తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం’ అని గుర్తు చేశారు.

అమెరికా విధించే టారిఫ్ వల్ల ప్రపంచ దేశాలు భయపడుతున్నా, భారత్ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా కాంకెప్ట్‌ను ముందుకు తీసుకుని జీఎస్టీ రేట్లు తగ్గించిందన్నారు. దీని ఫలితంగా పేదలు, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం కలిగిందన్నారు.మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా కాన్సెప్ట్‌తో జీఎస్టీ తగ్గించడం ద్వారా పేదలు, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం జరుగుతోంది.‘తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తోంది. మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అవసరమైన యూరియాను పంపిణీ చేస్తోంది. రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్ ను అడ్డుకోలేకపోతోంది’ అని ఆయన ఆరోపించారు.

# జీఎస్టీ సవరణలతో నిజమైన పండగ తెచ్చిన ప్రధాని మోదీ..

మొదటి పేజీ తరువాయి

తాజా నిర్ణయంతో సామాన్య మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరట లభించనుంది. సెప్టెంబర్ 22 నుండి అమలు లోకి రానున్న కొత్త జీఎస్టీ స్లాబులు, ఈ కొత్త విధానం ఈ నెల 22 వ తేదీ నుంచి అమలు లోకి రానుంది. న్యూ దిల్లీ లో 56 వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం తర్వాత ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈ జిఎస్టి స్లాబ్ లను ప్రకటించారు. ముఖ్యంగా ఆరోగ్య అవసరాల నిమిత్తం జిఎస్టి స్లాబ్ లను ఐదు శాతానికి తగ్గించడం వ్యాప్తంగా ప్రజలకు మేలు చేకూరుస్తుంది. కేంద్ర నిర్ణయంతో మెజారిటీ వస్తువులు 5 శాతం 18 శాతం స్లాబ్ లలోకి రావడం కొన్ని వస్తువులు అయితే జీరో శాతం పన్ను పరిధి లోకి రావడం వల్ల సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు . ఈ విధానం వల్ల కేంద్ర ప్రభుత్వ ఖజానాకు 48 వేల కోట్ల రెవిన్యూ ఇంప్లికేషన్ గా ఉంటుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. మోదీ నిర్ణయాన్ని మెచ్చుకున్న పవన్ కళ్యాణ్ జిఎస్టి స్లాబ్ల సవరణలు తాము స్వాగతిస్తున్నామని, ప్రధానికి, ఆర్థిక మంత్రికి, జిఎస్టి కౌన్సిల్ కు కృతజ్ఞతలను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లో తెలిపారు. దీనివల్ల పేదలకు, రైతుల నుండి వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. పోస్ట్ లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాతంత్ర దినోత్సవం నాడు ఎర్రకోట నుండి ప్రధానమంత్రి మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణల పై ఇచ్చిన హామీని నెరవేర్చినదన్నారు. ఆరోగ్య సంరక్షణకు తీసుకున్న మంచి నిర్ణయం ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తరువాత తరం సంస్కరణలను ముందుకు తీసుకు వచ్చిందని పవన్ కళ్యాణ్ అన్నారు. పేదలు, మధ్య తరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణకు ఇది గణనీయమైన ఉపశమనం అని ఆయన పేర్కొన్నారు. విద్య పైన, బీమా పైన జీఎస్టీ ని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజల పైన భారం లేకుండా ఉంటుందన్నారు. పేదల భవిష్యత్తును మరింత వృద్ధి చేయడాన్ని, తాను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రజల ఆర్థిక భారాన్ని తొలగించే జీఎస్టీ సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ సంస్కరణలు కోట్లాది ప్రజల ఆర్థిక భారాన్ని తొలగిస్తుంది అన్నారు. ప్రజల సంక్షేమం పైన స్పష్టమైన దృష్టితో ఈ సంస్కరణలను తీసుకువచ్చినందుకు ప్రధాని మోదీ కి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ జిఎస్టి సంస్కరణలు దేశానికి నిజమైన దీపావళి బహుమతిగా నిలుస్తాయని పవన్ కళ్యాణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సుగాలి ప్రీతి కేసు సీబీఐ కి సీఎం చంద్రబాబు నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. గురువారం అమరావతి లోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. 2017, ఆగస్టు 18 వ తేదీన సుగాలి ప్రీతి మృతి చెందింది. కర్నూలు లోని పాఠశాల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్ కు వేలాడుతూ ఆమె మృతదేహం కనిపించింది. దీంతో సుగాలీ ప్రీతి ఆత్మహత్య ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసును సీబీఐకి అప్పగించారు. కానీ దర్యాప్తు మాత్రం ముందుకు సాగలేదు. దాంతో సుగాలి ప్రీతికి న్యాయం చేస్తామని కూటమి నేతలు గతంలో ఆమె కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రీతి కేసును మరోసారి సీబీఐకి ప్రభుత్వం అప్పగించింది.

# ఒక్క రోజు ఆలస్యమైనా ఊరుకునేది లేదు

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిందేనని కాంట్రాక్టర్?కు గడువు విధించింది. ఎస్ఎల్?బీసీ ప్రాజెక్ట్ పనుల పునరుద్ధరణపై గురువారం (సెప్టెంబర్ 4) సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఎల్?బీసీ ప్రాజెక్ట్ తెలంగాణకు అత్యంత కీలకమని.. ఎట్టి పరిస్థితుల్లో ఎస్ఎల్?బీసీ పనులు ఆలస్యం కావడానికి వీలులేదని ఆదేశించారు. కాంట్రాక్టర్ ఒక్క రోజు పనులు ఆలస్యం చేసినా ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. శ్రీశైలం నుంచి అక్కంపల్లి రిజర్వాయర్ వరకు ఉన్న సమస్యలపై తక్షణమే సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్?బీసీకి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అటవీశాఖ అనుమతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సొరంగం తవ్వకంలో సింగరేణి నిపుణుల సేవలు వాడుకోవాలని సూచించారు. సొరంగంలో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలని ఆదేశించారు.కాగా, 2025 ఫిబ్రవరి 22న అమ్రాబాద్?మండలం దోమలపెంట వద్ద ఎస్ఎల్?బీసీ సొరంగం పనుల్లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందారు. ఈ ప్రమాదంతో ఎస్ఎల్ బీసీ టన్నెల్ పనులు నిలిచిపోయాయి. ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్?పనులను పున:ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సింగరేణికి నాలుగు ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

మొదటి పేజీ తరువాయి

మీదుగా సింగరేణి సంస్థ సీఎండీ బలరాం ఈ అవార్డులను అందుకున్నారు. గనులలో రామగుండం-3కు చెందిన ఆర్‌జీవోసీ-1 ఎక్స్‌టెన్షన్, ఇల్లందుకు చెందిన జీకే-5ఓసీకు, భూగర్భ గనుల్లో శ్రీరాంపూర్‌కు చెందిన ఆర్కే-6, ఆర్కే న్యూటెక్‌లు అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వశాఖ ప్రతి ఏటా అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్‌ను అందిస్తోంది. బొగ్గు గనుల పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం తదితర 84 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కంటే ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఈ రేటింగ్ అందిస్తారు. సింగరేణికి నాలుగు అవార్డులు రావడంపై సీఎండీ బలరాం హర్షం వ్యక్తం చేశారు. గనుల యాజమాన్యాలకు, కార్మికులకు అభినందనలు తెలిపారు.

## ఆదివాసి మేధావుల వేదిక తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బత్తుల ప్రకాష్ నియామకం



**సెప్టెంబర్ 4 ( సీ కే న్యూస్)**మంచిర్యాల జిల్లా, జన్నారం మండలానికి చెందిన బత్తుల ప్రకాష్‌ను తెలంగాణ రాష్ట్ర ఆదివాసి మేధావుల వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించినట్టు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అనుముల వంశీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, బత్తుల ప్రకాష్ ఆదివాసి సమాజ అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం కృషి చేస్తూ పలు ఉద్యమాల్లో ముందుండి పోరాడారని గుర్తు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేకంగా ఆదివాసుల భూమి హక్కులు, విద్య, ఉపాధి, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై బత్తుల ప్రకాష్ శ్రద్ధగా పనిచేస్తున్నారని తెలిపారు.

అదే విధంగా, ఆదివాసి మేధావుల వేదిక రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాటాలు నిర్వహిస్తోందని, సమాజ అభివృద్ధి కోసం తమ వేదిక ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం ప్రకాష్ మాట్లాడుతూ, ఈ నియామకం తనకు మరింత బలం, స్ఫూర్తినిచ్చిందని, ఆదివాసుల హక్కుల సాధన కోసం అన్ని వర్గాల మద్దతుతో పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారపు అమృత రావు తండ్రి గంగారపు ఆదాం మరణించగా ఆ కుటుంబాన్ని సందర్శించిన ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగరాగవరెడ్డ





**సి.కే న్యూస్ సెప్టెంబర్ 4 గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు " గంగారపు అమృత రావు గారి తండ్రి గంగారపు ఆదాము మృతి చెందగా విషయం తెలుసుకున్న జంగా రాఘవరెడ్డి భౌతిక కాయం మీద కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రొండి రాజు, మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, సన్నీ, గ్రామ పెద్దలు కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొనడం జరిగింది.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగరన్న..

**మంచిర్యాల నియోజకవర్గం... సెప్టెంబర్ 4 ( సీ కే న్యూస్)**లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల కు చెందిన %+%.రజిత గారికి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి 1,00,000/- లక్షల రూపాయల విలువ గల %బూజ% ని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు గారు..



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఆత్మకూర్(ఎం) పల్లెర్ల గ్రామానికి చెందిన పల్లపు మచ్చగిరి అనారోగ్య కారణంతో మృతి చెందరూ ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి,నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి, దండు గోపాల్,ఉడుత సత్తయ్య, మంగ శ్రీనివాస్,పల్లపు అశోక్,మేడి రవి,దండు నవీన్, కొమ్మిరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు



## భద్రాచలంలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), సెప్టెంబర్ 04,**భద్రాచల పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతి యుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్‌ల వద్ద లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృత భద్రతా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులకు ముఖ్య సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీజేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులు కొనసాగించాలన్నారు.

నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతం లో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని ఆయన హెచ్చరించారు.

జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి......



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించాలి
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబరు -4:**ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా చేపట్టిన పునఃనిర్మాణ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం చేపట్టిన ఆధునిక నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ పరిసరాలలో తిరుగుతూ పనుల పురోగతిని మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి మ్యాప్ లను పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాలసిన సౌకర్యాల ఏర్పాట్లలో ఏలాంటి రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ ల ప్రకారం నిర్మాణం పక్కాగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలగవద్దని మంత్రివర్యులు నిధులు మంజూరు చేశారని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు.

రైతుల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతతో పనులు పూర్తి చేయాలని, ఏజేన్సీ వారు అదనపు బృందాలు ఏర్పాటుచేసుకొని, వ్యవసాయ సీజన్ లోగా పనులు పూర్తి చేయాలని అన్నారు.

రైతుల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, వివరాలు తెలిపేలాగా ఎల్ఈడీ బోర్డులు, విశాలమైన పెద్ద పెద్ద షెడ్ లు, సరుకు నాణ్యత తెలిపే గ్రేడింగ్ యంత్రాలు, తేమశాతం నిర్ధారించే మిషన్లు, స్వచ్ఛమైన త్రాగునీటి కోసం ఆరు ప్రాంతాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, నాలుగు టాయిలెట్ కాంపెక్స్ లు, రైతుల ఆరోగ్య సమస్యలకు హెల్త్ సెంటర్, ఇస్కాన్ సహకారంతో రుచికరమైన భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్.

- 33 మంది స్టాఫ్ రిపోర్టర్లతో జిల్లా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయం.
- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ ని అభినందించిన చీకటి కార్తీక్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 04,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్ ను విద్యానగర్ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ మాట్లాడుతూ 33 జిల్లాల స్టాఫ్ రిపోర్టర్లను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తీరును అభినందించారు. అలాగే జిల్లా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్న కుమార్ ను అభినందించారు. జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రజా సమస్యలు అధికారికి దృష్టికి తీసుకువెళ్లే జర్నలిస్టులు , వారి కృషి సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుల రత్న కుమార్ స్టాఫ్ రిపోర్టర్లు జక్కుల ఫాల్గుణ, కత్తి బాలకృష్ణ, ఎస్.డి. సయ్యద్ రబ్బాని యూత్ కాంగ్రెస్ నాయకులు మతిన్ తదితరులు పాల్గొన్నారు.





**సెప్టెంబర్ (04) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**

కంగ్టి గ్రామపంచాయతీ కార్మికుల పట్ల దురుసుగా మాట్లాడిన ఎంపీడీవో, ఎంపీఓ లను సస్పెండ్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. సమస్యలు చెప్పుకోవడానికి వెళితే ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదని పేర్కొన్నారు. ఆ ఇద్దరిని సస్పెండ్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతికి వినతిపత్రం అందజేశారు.

## సెప్టెంబర్ 6న మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ : పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్- 4**

ఈ నెల 6న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 6 (శనివారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6, ఉదయం 6.00 గంటల నుండి సెప్టెంబర్ 7, ఉదయం 6.00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ %డ% రెస్టారెంట్లు, క్లబ్‌లు, హెూటళ్ళు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## పట్టుబడిన 12 వాహనాలు సెప్టెంబర్ 9న వేలం.... ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జనార్ధన్ రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి(ఖమ్మం, సెప్టెంబర్ -4:**వివిధ కేసులలో పట్టుబడిన 12 వాహనాలను సెప్టెంబర్ 9న ఉదయం 11.00 గంటలకు ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్-1లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

వేలం వేయు వాహనాలు బజాజ్ ఆటో, హెూండా యాక్టివా, హెూండా సిబి ట్విస్టర్, హీరో హెూండా ప్యాషన్ ప్రో, బజాజ్ పల్సర్, హెూండా షైన్, హెూండా డిఐఓ, టివిఎస్ జూపిటర్, హీరో స్ప్లెండర్ ప్లస్, రాయల్ ఎన్ ఫీల్డ్, హీరో స్ప్లెండర్ ప్రో, బజాజ్ ఆర్ఈ సిఎన్జి ఆటో లు రోడ్డు వర్తి కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు.

వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు నిర్ణీత 25 శాతం ఈఎండి ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం సెప్టెంబర్ 9న ఉదయం 11.00 గంటలకు జరుగుతుందని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో మద్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయం-1లో సంప్రదించాలని డిప్యూటీ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మెరుగైన వసరుల ఏర్పాటుతో భావితరాలకు నాణ్యమైన విద్య.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- అత్యాధునిక వసతులతో సుమారు 25 ఎకరాలలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం
- చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
- మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/బోనకల్, సెప్టెంబరు -04:** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
గురువారం మధిర నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. భవనాల నమూనా మ్యాప్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.
ఉమ్మడి కుటుంబంలా అందర్నీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.
సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.
త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని నిర్మాణ సంస్థను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ తహసీల్దారు రమాదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన జడ్పీ సీఈవో.

33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల జిల్లా ప్రెస్ క్లబ్ .




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 04,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో జడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాగలక్ష్మిని వారి చాంబర్లో జిల్లా ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్ల బృందం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను జడ్పీ సీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నా 33 మంది మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ స్టాప్ రిపోర్టర్లు కత్తి బాలకృష్ణ, జె పల్గుణ, ఎన్. ఎస్డి నూర్ రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ డిగ్రీ కళాశాల బోటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి రమేష్ కు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అధ్యాపక అవార్డు....

అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేష్ ను అభినందించిన అధ్యాపక బృందం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 04,** పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న బోటనీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి రమేష్ కు స్టేట్ లెవెల్ లో జాతీయ ఉత్తమ అధ్యాపకుడు అవార్డు వరించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మాట్లాడుతూ.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని టీచర్స్ డే రోజున మా కళాశాలకు బెస్ట్ టీచర్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని గత సంవత్సరం కూడా కళాశాలలోని ఇద్దరు అధ్యాపకులకు బెస్ట్ టీచర్ అవార్డు రావడం జరిగిందని కళాశాలలో ఉన్నటువంటి అధ్యాపకులు ఎంతో నైపుణ్యం, వృత్తిపట్ల నిబద్ధతతో పాటుగా కళాశాలలో వారు విద్యార్థులకు బోధించే విధానము వారి యొక్క స్టేట్ లెవల్ ప్రాజెక్ట్స్ రీసెర్చ్ పబ్లికేషన్స్ మరియు వారు విద్యార్థులు యొక్క రిజల్ట్ మరియు సమాజంలో వారు చేసేటువంటి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డువరించిందని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక అధ్యాపకేత్ర బంధం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి డాక్టర్ టి అరుణ కుమారి డాక్టర్ కొండలరావు డాక్టర్ వేముల కామేశ్వరరావు డాక్టర్ శెట్టి స్వరూపారాణి పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు పొట్ల పువ్వు శ్రీనివాస్ డాక్టర్ శ్రీదేవి బాబ్జి ఖాన్ దీపిక హారిక రమేష్ శ్రీను ధర్మారావు కరిమ రమేష్ హారిక మరియు శివ రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## యంగ్ బాయ్స్ మట్టి గణపయ్యకు 10 కేజీల డ్రైఫ్రూట్స్ విప్పపువ్వు లడ్డూ సమర్పించిన భక్తుడు.





- భద్రాచలంలో 18 ఏళ్లుగా మట్టి గణపతితో నవరాత్రోత్సవాలు కొనసాగింపు.
- భక్తితో పాటు పర్యావరణం కాపాడటమే యంగ్ బాయ్స్ ఉద్దేశ్యం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 04,** భద్రాచలం : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్ర పట్టణంలో యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మట్టి గణపయ్యకు 10 కేజీల విప్పలడ్డూను సమర్పించాడు బోర పెద్దిరెడ్డి అనే భక్తుడు. అనంతరం గణపతి మహారాజుకు దూపదీపనైవేద్యలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రాద్రి రామయ్య వనవాసం చేసిన ఈ ప్రాంతంలో వైకుంఠ రాముడికి అత్యంత ప్రీతిపాత్రనైనది కూడా విప్ప ప్రసాదమే అని పర్యావరణ రహిత విగ్రంగా పేరొంది 18 అడుగుల మట్టి గణపయ్యకు వాటర్ కలర్స్ తో సుందరంగా కొలువై పూజలందుకుంటున్న గణపతి మహారాజుకు విప్పాపువ్వ డ్రైఫ్రూట్స్ లడ్డు అందించి మొక్కును తీర్చుకున్నానని భక్తుడు తెలిపాడు. బొజ్జ గణపయ్యకు నిర్వహించిన పూజా కార్యక్రమంలో పి. శ్రీకాంత్ రెడ్డి, మల్లెల లోకేష్ కుమార్, సీరపు సాయి సంపత్ రెడ్డి, ఆకుల వెంకట్, బెల్లంకొండ పుష్పగిరిలు పాల్గొన్నారు.

**18 అడుగుల మట్టి మహా గణపయ్య.....**

భద్రాచల పట్టణంలో ప్రభుత్వ ఏరియా అసువత్రి సెంటర్ నందు గణపతి నవరాత్రి ఉత్సవాలు వినూత్నంగా జరుగుతున్నాయి. ప్రతి యేటా పర్యావరణహితమైన మట్టి గణపతులను ప్రతిష్టిస్తూ గత 22 ఏళ్లుగా యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ ఉత్సవాలను నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని బొంబాయి ప్రాంతం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 18 అడుగుల భారీ మట్టి మహా గణపయ్య విగ్రహం పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

**ఆరోగ్యానికే కాదు.. భక్తికి, పవిత్రతకూ విప్పలడ్డూనే అతి ముఖ్యం.....**

విప్పపూల లడ్డులి భద్రాచలం ఏజెన్సీలోని వస్తారంగా లభించే అటవీ ఉత్పత్తుల్లో విప్ప పువ్వు ఒకటి. గిరిజనులు సేకరించిన విప్పువ్వ ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే గాక అనేక అనారోగ్య సమస్యలను రూపుమాపే దివ్య ఔషద గున్నాలన్న 10 కేజీల విప్పపువ్వ డ్రైఫ్రూట్స్ లడ్డూను తయారు చేసి గణపతి మండపంలో సమర్పించి భక్తిని చేటుకున్న బోర పెద్దిరెడ్డి అనే భక్తుడిని పట్టణ ప్రముఖులు ప్రశంశించారు.

## ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం 2025.

- గురువుల గొప్పదనం..ఉపాధ్యాయ దినోత్సవ ఔన్నత్యం ఇదే.
- 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 04,**
మండలంలోని ధన్బాద్ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు
ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ జెరోమియస్ బ్రదర్ దయాబాన్ విచ్చేశారు .అనంతరం ముఖ్య అతిధులచే జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభించారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనందించేలా విద్యార్థిని విద్యార్థులు చేత వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్నమాట. అలాంటి గురువును దైవం కంటే మిన్నగా ఆరాధించే సంస్కృతి మనది అని వైస్ ప్రిన్సిపల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం నిర్వహించిన స్వీయ పాలన విద్యార్థిని విద్యార్థుల సెల్ఫ్ గవర్నమెంట్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు ఉపాధ్యాయుని సన్మానించి బహుమతులు బహుకరించారు.ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ జెరోమియస్ బ్రదర్ దయాబాన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- లబ్ధిదారుల అనుమతితోనే పశువుల కొనుగోలు చేపట్టాలి
- ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా భీమా సౌకర్యం కల్పించాలి
- పాడి పశువుల రీసైక్లింగ్ పాల్పడకుండా పటిష్ట చర్యలు
- ఇందిరా మహిళ డెయిరీ టీం సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్ని దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం - మధిర, సెప్టెంబర్-04:** ఇందిరా మహిళ డైరీ లబ్దిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
మధిర కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మధిర నియోజకవర్గం లో 5 మండలాలలో పైలట్ ప్రాజెక్టు గా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగొలు టీం సభ్యులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు.
ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ఆరంభం నుంచి కట్టుదిట్టంగా జరగాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు. పశువుల కొనుగోలు కోసం 10 బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో 6 మంది సభ్యులు ఉంటారని అన్నారు.
పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.
పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు.
పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలు కు సంబంధించి డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పనిసరిగా భీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని, ఎక్కువ పశువులు ఒకే వాహనంలో రవాణా చేయరాదని అన్నారు.
పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు.
పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించుకుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూసి, ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో డిఆర్డీఏ ఎన్. సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి, మధిర తహసీల్దారు మండల రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఎంపీడివోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ.....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఎంపికైన గ్రామపాలన అధికారుల నుండి ఆప్షన్ ఫారం స్వీకరణ
- పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ -4:** నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.
ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించి, ఆప్షన్ ఫారం లను స్వీకరించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న 299 క్లస్టర్ లలో రెవెన్యూ పరిపాలన పటిష్టతకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకుందని, ఇటీవల నిర్వహించిన పరీక్షలో 253 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 240 మంది లోకల్, 13 మంది నాన్ లోకల్ ఉన్నారని తెలిపారు.
3 సంవత్సరాల తర్వాత మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లు రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏలు రావడం జరుగుతుందని అన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతం నుంచి సీసీఎల్ఏ వరకు రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండేదని, ఎప్పటికప్పుడు నియతకాల నివేదికలు సమర్పించాల్సి ఉండేదని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామీణ ప్రాంతం నుంచి మరోసారి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు.
వరదల వంటి విపత్కర సమయంలో కూడా రెవెన్యూ వ్యవస్థ తరపున గ్రామీణ ప్రాంతాల్లో విఆర్ఓ బాధ్యతతో పనిచేసే వారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వహణ బాధ్యతలు మరోసారి ప్రభుత్వం నమ్మకంతో అప్పగిస్తున్నదని, అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ కొనసాగుతుందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మనల్ని మనం నిరూపించుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.
గ్రామపాలన అధికారులకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తామని అన్నారు. శుక్రవారం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న వెంటనే 15 రోజులలో విధులలో చేరాలని అన్నారు. శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్డర్ తీసుకునేందుకు జిల్లా కేంద్రం నుండి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.
అనంతరం అదనపు కలెక్టర్, డి.ఆర్.ఓ. లు ఎంపికైన గ్రామపాలన అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, జిల్లా క్రీడా అధికారి/రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలి

● భక్తులకు అన్నప్రసాద చేసిన వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర సోమిరెడ్డి



**ఆత్మకూర్ (ఎం) సీ కే న్యూస్**
లింగరాజుపల్లి గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర అన్నప్రసాద చేసిన దాతలు ఎర్ర పావని లింగారెడ్డి వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎర్ర యమున సోమిరెడ్డి భక్తులకు అన్నప్రసాద నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డాన్ బోస్కో పాఠశాల పినపాకలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు





**తల్లాడ సెప్టెంబర్ 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** గురువారం డాన్ బోస్కో పాఠశాల పినపాక తల్లాడ మండలంనందు ఘనంగా ముందస్తుగానే ఉపాధ్యాయ ఉత్సవాలు జరిగాయి.

ఈ ఉత్సవాలలోని ప్రథమ భాగంలో పాఠశాల పదవ తరగతి విద్యార్థిని -విద్యార్థులు తమ ప్రియతమ ఉపాధ్యాయులను మైమరిపించే పాఠ్యాంశ బోధనాలను నర్సరీ నుంచి తొమ్మిదవ తరగతి వరకు బోధించారు. ఈ విధంగా వారు తమ ఉపాధ్యాయుల పట్ల తమ యొక్క ప్రేమను, అభిమానమునుమరియు గౌరవమును చాటుకున్నారు.

ఈ సంబరాలలోని ద్వితీయ భాగంలో బాల బాలికలు మనసులను దోచుకునే వివిధ నృత్యాలను ప్రదర్శించి తమ ప్రతిభలను వ్యక్తపరిచినారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ ఫాదర్. ప్రదీప్ రెడ్డి మరియు అడ్మినిస్ట్రేటర్ ఫాదర్. రాజీవ్ మరియు డీన్ ఫాదర్. డేవిడ్ సుందర్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో పాఠశాలలోని 52 మంది బోధన- బోధనేతర సిబ్బందిని వ్యక్తిగతంగా సన్మానించి వారికి బహుమతులను అందజేశారు. తన సందేశంలో ముఖ్య అతిథులు ఫాదర్ ప్రదీప్ రెడ్డి పాఠశాల బోధన సిబ్బందిని సన్మానిస్తూ, వారి కృషిని మరియు అంకిత భావాన్ని గుర్తుచేసి ప్రశంసించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు స్ఫూర్తిగా ఉండాలని వారి వారి బాధ్యతలను గుర్తు చేశారు.

ఈ పండుగలోని తృతీయ భాగంలో పాఠశాల బోధన-బోధనేతర సిబ్బంది అందరు పసందైన రుచులతో కూడిన విందులో పాల్గొన్నారు.

## తమ్మినేని నీలమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్..



**తల్లాడ సెప్టెంబర్ 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన మల్లిడి వెంకటయ్య అత్తగారు తమ్మినేని నీలమ్మకు ఇటీవల మృతి చెందారు. ఆమె దశదినకర్మ గురువారం తెల్దారుపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం నాయకులు దొడ్డ వెంకటయ్య, ఆపతి రామయ్య, మల్లిడి శేషయ్య, మల్లీడి వెంకటయ్య, తుమ్మలపల్లి అనంతయ్య, దొడ్డ శ్రీను, దొడ్డ వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

## మనల్ని కేంద్రంలో వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏలేచంద్రశేఖర్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలోని వివిధ యువజన సంఘాల వినాయక మండపాలను సందర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో సందర్శించిన వారు వలిగొండ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మరియు బిజెపి నాయకులు గంగాధరి దయాకర్, మందుల నాగరాజు, బచ్చు శ్రీనివాస్, మాటూరి కృష్ణ, పాతకోట నరేష్, ఎదురు గట్ల వెంకటేశం, కీర్తి వెంకటేశం,మైసొల్ల మచ్చ గిరి పాల్గొనడం జరిగింది.









## ఆరూరులో కొడితల కర్ణాకర్ సమక్షంలో అన్నదాన కార్యక్రమం.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో కొడితల కరుణాకర్ కుటుంబ సభ్యులు పాల్గొని ప్రిన్స్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యుల సమక్షంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ కు 5000 రూపాయలు విరాళం అందజేత.



**సి.కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 4.**
యాదాద్రి భువనగిరి జిల్లా ముదిగొండ మండల పరిధిలోని ఆరూర్ బీసీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలోని వినాయక కమిటీకి 5000 రూపాయల విరాళం అందించిన డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## అరూరు గ్రామంలో వివిధ గణేష్ మన పాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి ని శ్రీ గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా శాలువాతో సన్మాన కార్యక్రమం చేసిన యూత్ సభ్యులు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు పాల్గొన్నారు

## శ్రీ సంపత్ వినాయకుడిని దర్శించుకున్న కరణం నర్సింగరావు(కె.ఎన్.ఆర్.)





**సి కె న్యూస్** మండలం,పెదముషిడివాడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవములు సందర్భంగా శ్రీ సంపత్ వినాయక యూత్ ఆధ్వర్యంలో గణపతిని మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరణం నర్సింగరావు గురువారం దర్శించుకున్నారు. అనంతరం నిర్వహణ ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమానికి నిమిత్తం టోటల్ రైస్ బ్యాగులు విరాళం గా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోండా అచ్చిబాబు , మాజీ ఎంపీటీసీ కె.గోవిందరాజు ఉప సర్పంచ్ అలమండ నారాయణరావు , వార్డ్ నెంబర్ మాణిక్యం, దలిబోయిన దేముడు , మడక ప్రసాద్ , నరసింహ , వడ్డాది గణేష్ పిల్లా ఉమామహేశ్వరరావు, బోండా రవి, నీలికోండా హేమంత్, పిల్లా నవివ్, బలిరెడ్డి రవి, శ్రీ సంపత్ వినాయక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

# బీఆర్ఎస్ ముందు రాజకీయ గండాలు

టీఆర్ఎస్ గా ఏర్పాటు అయి బీఆర్ఎస్ గా మారి ఈ ఏడాదే పాతికేళ్ళ పండుగను ఘనంగా వరంగల్ లో గులాబీ పార్టీ జరుపుకుంది. అయితే ఆ తరువాతనే ఎక్కడ లేని కష్టాలు బీఆర్ఎస్ కి వచ్చి పడుతున్నాయి. ఏనాడైనా ఊహించారా కేసీఆర్ సొంత కుమార్తె కవిత పార్టీ మీద కత్తులు దూస్తుందని. అంతే కాదు ఏ రోజు అయినా అనుకున్నారా పార్టీలో కీలక నేతల మీద అవినీతి ఆరోపణలు వస్తాయని కథ కాస్తా సీబీఐ విచారణ దాకా వెళ్తుందని. పార్టీకి ఒక్క ఎంపీ సీటు కూడా రాని పరిస్థితి ఉంటుందని కలలో అయినా అనుకున్నారా. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టలేని నిస్సహాయతకు చేరుకుంటారని కూడా భావించారా అన్నదే ఆ పార్టీలో చర్చగా ఉంది.

**ఊపుతో వేడితో :**

ఉద్యమ పార్టీ అంటే ఇలాగే ఉండాలి అన్నట్లుగా టీఆర్ఎస్ ని పరుగులు పెట్టించారు. ఆ ఊపుని వేడిని ఏకంగా పద్నాలుగేళ్ల పాటు కొనసాగించారు. ఒక్కడుగా వచ్చి ఎందరినో పోగేసి వేలు లక్షల గొంతుకగా తెలంగాణా నినాదాన్ని మార్చి అందులో తాను సారధిగా పగ్గాలు చేపట్టి గల్లీ నుంచి ఢిల్లీ దాకా గడగడలాడించిన కేసీఆర్ అంటే ఒక ప్రకంపన అన్నది ఒకనాటి పేరు. ఇపుడు సొంత కుమార్తె ఆయనను ధిక్కరించి దూరం కావడం రాజకీయ విచిత్రం అనాలో విధి వైపరిత్యం అనాలో కూడా అర్ధం కాని పరిస్థితి గా ఉంది అని అంటున్నారు.

**మెడకు కాళేశ్వరం :**

కాళేశ్వరం తెలంగాణా తల్లి సిగలో అలంకారం అవుతుందని కేసీఆర్ భావించారు. అది కాస్తా చివరికి తమ మెడకే చుట్టుకుని అవినీతి ఆరోపణల హారంగా మారుతుందని పెను భారంగా సైతం నిలుస్తుందని అసలు ఊహించలేకపోయారు. పీసీ ఘోష్ ఏకంగా ఏణ్ణర్థం పాటు విచారణ జరిపి ఆరు వందల పేజీల నివేదిక ఇస్తే అందులో ఉన్నది అంతా ప్రజా ధనం దుర్వినియోగం చేసారని అతి భారీ వడ్డీలకు అప్పులు చేశారు అని. దాంతోనే బీఆర్ఎస్ ఇబ్బంది పడింది. అయితే తెలంగాణా అసెంబ్లీలో చర్చ కాస్తా ధాటీగా సాగిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న సంచలన నిర్ణయం సీబీఐ విచారణకు అప్పగించడం. దాంతోనే మొత్తం వ్యవహారం ఇపుడు బీఆర్ఎస్ కి ఉచ్చుగా మారబోతుందా అన్నదే హాట్ టాపిక్ గా ఉంది.

**సవాళ్ళ నుంచి సంక్షోభాలతో :**

ఏ ముహూర్తాన టీఆర్ఎస్ ని కాస్తా బీఆర్ఎస్ గా మార్చారో తెలియదు కానీ సవాళ్ళు ఎదురవుతున్నాయి. అవి కాస్తా పెను సంక్షోభాలకు దారి తీస్తున్నాయి. 2023 ఎన్నికల్లో భారీ పరాజయం అన్నది యాధృచ్ఛికం అనుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఓటమి నుంచి విజయం వైపుగా సాగుతామన్న ధీమా ఎంతగా పెంచుకున్నా దానికి తగిన మౌలికమైన బలం మాత్రం దక్కడంలేదు. ఈలోగా పార్టీలో సంక్షోభాలు కుటుంబంలో అంతర్గత సంఘర్షణలు అన్నీ కలసి గులాబీ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు.

**కేసీఆర్ లో భయమా :**

ఎన్నో ఉద్యమాలను చేశారు, చూశారు, మరెన్నో పోరాటాలను ధీటుగా ఎదుర్కొన్నారు. అలాంటి కేసీఆర్ లో తొలిసారి భయం కనిపిస్తోందా అంటే జవాబు ఇదమిద్ధంగా ఎవరూ చెప్పలేకపోతున్నారు కానీ పెద్దాయన అయితే టెన్షన్ లో ఉన్నారనే ప్రచారం మాత్రం జరుగుతోంది అంటున్నారు. ఇక సీబీఐ విచారణ వద్దు అని హైకోర్టుకు వెళ్ళి పిటిషన్ దాఖలు చేయడంతో జనాలలో కూడా డౌట్లు పెరిగిపోతున్నాయి. ఏ తప్పూ చేయకపోతే విచారణ సీబీఐతో చేస్తే ఏమిటి మరో సంస్థతో చేస్తే ఏమిటి అన్న చర్చ వస్తోంది. మొత్తం మీద సీబీఐ తో బీఆర్ఎస్ లో అలజడి మొదలైంది అంటున్నారు. ఇక చూస్తే పార్టీలో కవిత ఎపిసోడ్ అన్నది ఆరంభమే అని ముందు ముందు మరిన్ని రాజకీయ గండాలు ఉంటాయని కూడా అంటున్నారు అంటే బీఆర్ఎస్ ఏ విధంగా తట్టుకుని సాగుతుందో చూడాల్సి ఉంది.

# ఇంట్లో మొక్కలు పెంచితే.. బోలెడన్ని ప్రయోజనాలు

## గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది

## వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల

## ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం

## ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం

కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.



**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే.. జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

## శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో

## బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి

## ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్ఠంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.

**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.



పూజా హెగ్డే టుట్టి ఫ్రూటీ క్యూటీ

# రాజా సాబ్ మీదే ఆ ఇద్దరి హెూప్స్..?

రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమాను మారుతి చాలా పెద్ద ప్లానింగ్ తోనే చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్ గా నటించింది. సినిమా టీజర్ లోనే ఈ ఇద్దరి పాత్రలను ఇంట్రడ్యూస్ చేశాడు మారుతి. సో తప్పకుండా ఈ ఇద్దరికి సినిమాలో మంచి రోల్స్ పడినట్టు ఉన్నాయి. రెబల్ స్టార్ ప్రభాస్ తో ఛాన్స్ కాబట్టి కచ్చితంగా ఈ ఇద్దరికి మంచి ఛాన్స్ ఉంటుంది.



**రాజా సాబ్ తోనే అమ్మడు హిట్ టార్గెట్..**

ఐతే నిధి అగర్వాల్ విషయానికి వస్తే ఈమధ్యనే హరి హర వీరమల్లు సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో తన రోల్ లెంగ్త్ ఎలా ఉన్నా ఉన్నంతలో ఓకే అనిపించింది. ఐతే రాజా సాబ్ తోనే అమ్మడు హిట్ టార్గెట్ పెట్టుకుంది. హరి హర వీరమల్లు ప్రమోషన్స్ టైం లో నిధి చాలా కష్టపడింది. మరి ప్రభాస్ రాజా సాబ్ కోసం కూడా అదే తరహాలో ప్రమోషన్స్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. ఐతే ప్రభాస్ రాజా సాబ్ తో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది అమ్మడు. ఇక మలయాళ భామ మాళవిక మోహనన్ ని చూస్తే.. ఇప్పటికే తమిళ్, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తుంది అమ్మడు. ఐతే తెలుగులో తనకు ఇదే తొలి సినిమా.. ఈ సినిమాతో అమ్మడు తెలుగు ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది. సినిమాలే కాదు ఫోటో షూట్స్ తో కూడా మెప్పిస్తున్న మాళవిక మోహనన్ రాజా సాబ్ హిట్ పడితే మాత్రం తెలుగులో మరిన్ని ఛాన్స్ లు రాబట్టుకుంటుంది.

**మ్యూజిక్ కూడా సంథింగ్ స్పెషల్..**

నిధి అగర్వాల్, మాళవిక ఈ ఇద్దరు కూడా రాజా సాబ్ తో తమ లక్ టెస్ట్ చేసుకోవాలని చూస్తున్నారు. ఈ ఇద్దరు అందాల భామలు కూడా ఈ సినిమా మీదే హెూప్స్ పెట్టుకున్నారు. మరి మారుతి ఈ ఇద్దరిని ఎలా ప్లాన్ చేశాడో చూడాలి. రాజా సాబ్ సినిమా నిన్నటిదాకా డిసెంబర్ 5కి రిలీజ్ అని చెప్పగా లేటెస్ట్ గా సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నట్టు అనౌన్స్ చేశారు మేకర్స్. రాజా సాబ్ సినిమాకు థమన్ ఇస్తున్న మ్యూజిక్ కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుంది. తప్పకుండా ఈ మూవీపై థమన్ కూడా తన మార్క్ సెట్ చేస్తాడని చెప్పొచ్చు. రాజా సాబ్ సినిమా 2026 సంక్రాంతికి మెగాస్టార్ మన శంకర వరప్రసాద్ తో పాటుగా మరో రెండు సినిమాలతో పోటీ పడుతుంది.

## సంప్రదాయం లో వైష్ణవి చైతన్య దయ



# అఖండ 2 రిలీజ్.. మళ్లీ ప్లాన్ మారిందా?



టాలీవుడ్‌లో మాస్ ఆడియన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ అఖండ 2:తాండవం. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. మొదటి భాగం అఖండ సూపర్ సక్సెస్ కావడంతో సీక్వెల్‌పై మాస్ ఆడియన్స్ ఎక్సైట్మెంట్ మరో లెవెల్‌లో ఉంది. సెప్టెంబర్‌లోనే ఈ సినిమా రావాల్సి ఉండగా, పోస్ట్ ప్రొడక్షన్ జాప్యం కారణంగా వాయిదా పడింది. ఇక ఇప్పుడు రిలీజ్ డేట్‌పై కొత్త బజ్ నడుస్తోంది. డిసెంబర్ 5న రిలీజ్ అవ్వాల్సిన రాజా సాబ్ జనవరికి వెళ్లిపోయింది. దీంతో ఆ డేట్ ఖాళీగా ఉందనే టాక్ మొదలైంది. అదే సమయంలో అఖండ 2 వస్తే బెస్ట్ అని అనుకున్నారు. మేకర్స్ కూడా అదే ఆలోచించారు. కానీ ఇప్పుడు ఏమైందో ఏమో గానీ అఖండ కూడా కూడా జనవరి స్లాట్‌కి షిఫ్ట్ అయ్యే అవకాశముందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. ఈ కొత్త రూమర్స్ ఫ్యాన్స్‌లో హైప్ పెంచుతున్నాయి. జనవరిలో సంక్రాంతి సీజన్ ఉంటే, అఖండ 2 లాంటి మాస్ ఎంటర్‌టైనర్ రాక ఆడియన్స్‌కి పండుగ పండగలా మారనుంది. సినిమాకు సంబంధించిన మ్యూజిక్‌ని థమన్ అందిస్తున్నారు. ఈసారి థమన్ మ్యూజిక్ మరింత మాస్ రేంజ్‌లో ఉంటుందని అంచనాలు. అదే సమయంలో యాక్షన్ బ్లాక్స్‌ను హాలీవుడ్ స్టంట్స్ స్థాయిలో డిజైన్ చేస్తున్నారని సమాచారం. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంటలు ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా మేకింగ్ కొనసాగుతోంది. బోయపాటి – బాలయ్య కాంబినేషన్‌లో వచ్చిన సింహా, లెజెండ్, అఖండ మూడు బ్లాక్‌బస్టర్లు కావడంతో ఈ నాలుగో కాంబోపై నమ్మకం రెట్టింపైంది. అభిమానులు సోషల్ మీడియాలో “జనవరి అంటే నందమూరి బాక్సాఫీస్” అంటూ ఫుల్ హైప్ క్రియేట్ చేస్తున్నారు. ఒకవైపు రాజా సాబ్ వెనక్కి వెళ్ళడంతో, మరోవైపు అఖండ 2 జనవరి సీజన్‌కి వస్తుందనే బజ్‌తో, ఇప్పుడు ఈ సీజన్ మరింత ఆసక్తికరంగా మారింది.